# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 274 | వరంగల్ | మంగళవారం, 04 ఆగస్టు 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






## ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యత

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి :** జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో గల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. 326 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల, తొర్రూరు వ్యవసాయ

## మార్కెట్లకు మహర్దశ

### ఎమ్మెల్యే కృషితో అభివృద్ధికి రూ.3.35 కోట్ల నిధులు



**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. వ్యవసాయ శాఖ మంత్రి, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను పలు మార్లు కలిసి, మార్కెట్ యార్డుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు. దీంతో సర్కార్ కొడకండ్ల, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధి పనులకు రూ.3.35 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. ఆయా నిధుల వివరాలు, మంజూరు అనుమతి పత్రాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదగా ఎమ్మెల్యే అందుకున్నారు.

## దొంగ కమిటీని నమ్మొద్దు

- మండలంలో రిజిస్ట్రేషన్ ప్రెస్ క్లబ్ ఒక్కటే ఉంది
- కమిటీల పేరుతో ప్రెస్ క్లబ్ ను విచ్ఛిన్నం చేస్తే సహించం
- సత్య న్యూస్ ముసుగులో వసూల్ దంద
- ఉద్యోగులను పీడిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నవైనం
- ఒక్కో వార్తకు ఒక్కో రేటు



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** కమిటీల పేరుతో ప్రెస్ క్లబ్ ను విచ్చినం చేస్తే సహించేది లేదని రిజిస్ట్రేషన్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డా,కుమ్మరి రామ్మూర్తి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలో రిజిస్ట్రేషన్ అయిన ప్రెస్ క్లబ్ ఒక్కటి మాత్రమే ఉందని, దానిని చీల్చడానికి ప్రయత్నిస్తే సహించబోమని అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఓ ప్రముఖ పత్రికలో పనిచేస్తూ వసూళ్ల పరంపరకు తెరలేపుతున్నాడని, మండలంలో తెర వెనుక (షాడో) సత్య పేపర్ ను అడ్డుపెట్టుకొని వసూళ్లకు తెరలేపుతున్నాడు. ఒక్కో వార్తకు ఒక్కో రేటు. ఉద్యోగులు పదవి విరమణ పొందితే రూ. 10,000 వేల ప్యాకేజీ తీసుకొని వార్త రాస్తున్నాడు. మండలంలో జరుగుతున్న స్పాట్ వార్తలకు ఒక్కో దానికి 500 నుంచి 2,000 వసూలు చేసి సత్య న్యూస్ లో వార్త పంపిస్తున్నాడు. ఎన్నికల ముందు సర్వే పేరుతో లక్షలు దండుకుంటున్నాడు. సర్పంచికి సర్వే చేస్తే ఒక లక్ష, ఎంపీటీసీ, ఎంపీపీ సర్వే చేస్తే లక్ష యాభై వేలు , ఎమ్మెల్యే ఎలక్షన్లో సర్వే చేస్తే 10 లక్షలు వసూలు చేస్తున్నాడని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. చివరికి కిరాణం షాపులో కూడా షాంపూలు ఎత్తుకెళ్తున్నవైనం మండలంలో కనిపిస్తున్నదని , ఆశా వర్కర్లు, అంగనవాడి టీచర్లు, హెల్త్ సబ్ సెంటర్ ల ఉద్యోగులను పీడిస్తూ వసూలు చేస్తున్నాడన్నారు . మండలంలో రిజిస్ట్రేషన్ అయిన ప్రెస్ క్లబ్ ఉండగా .. తన సొంత ప్రయోజనాల కోసం చిన్నాచితక అమాయకమైన నలుగురిని వెంటేసుకొని దానికి ప్రెస్ క్లబ్ అని పేరు పెట్టి వారికి తెలియకుండా వసూళ్లకు పాల్పడుతున్నాడు. మండలంలో ప్రముఖ విలేఖరి గురించి చర్చనీయాంశంగా మారిందన్నారు. నైతిక విలువలు లేని క్లబ్ ను ఏర్పాటు చేస్తూ అధికారులను, ఉద్యోగులను, ప్రజా ప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించబోమని తెలిపారు. మండలంలోని అధికారులు, ఉద్యోగులు , ప్రజాప్రతినిధులు గమనించగలరని రిజిస్ట్రేషన్ ప్రెస్ క్లబ్ సభ్యులు కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గుల్లపల్లి సదానందం, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ,ఉపాధ్యక్షుడు రాయారపు రాజు, కోశాధికారి సుధగాని యాకయ్య, సభ్యులు తులసి వేణు, గంగారపు మధు, చింతల ఐలయ్య, కూతాటి రమేష్, మల్లేష్, చైతన్య శర్మ తదితరులు ఉన్నారు.



## ధరణి పై దొరికే అమృతం తల్లి పాలు

### చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

**పాలకుర్తి వాణి, కరీమాబాద్ :** శిశువుకు ధరణిపై దొరికే ఏకైక అమృతం తల్లిపాలేనని, పాలసీసా పిల్లల పాలిట మారనా యుధమని, తల్లిపాలను తాగించండి శిషూ మరణాలను తగ్గించండి అని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. ఉరుసు, కరీమాబాద్ గుండుబావి ప్రాంతంలో ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు జరిపే తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు శ్రీరాముల వీరన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ శిశు ఆహారం, పాల బాటిళ్ల పరిశ్రమల వాణిజ్య ప్రకటనల భారీ నుండి తల్లులను దూరంగా ఉండేలా సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీలు అవగాహన పెంచాలని, తల్లిపాలు బిడ్డలకు వజ్రకవచమని, పిల్లలకు పాలివ్వడం ద్వారా తల్లులకు క్యాన్సర్, గర్భాశయ వ్యాధులు, రక్తస్రావం వంటి రోగాల నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, కొప్పుల కుమార్ స్వామి, దామర కొండ జయలక్ష్మి, అప్పల విజయ, మేడిది కల్పన, అనురాధ, సరోజ, సాంబలక్ష్మి, సరళ ,రామలక్ష్మి, సారంగ పాణి తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టంతో శ్రద్ధగా చదవాలి

### విద్యార్థులకు బూట్లు సాక్స్ వితరణ

**పాలకుర్తి వాణి, జనగామ** : లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ దత్తత పాఠశాల జిల్లా పరిషత్ హై స్కూల్ శామీర్పేట్ లో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కొత్తపల్లి జాన్ బన్నీ పుట్టిన రోజు సందర్భంగా 60 మంది పిల్లల కు బూట్లు సాక్స్ (₹ 25,000/ విలువ) వితరణ చేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కె. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విశ్రాంత లెక్చరర్లు అంచూరి రమేశ్, డా. జి. సీతారాం మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో శ్రద్ధగా చదవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవి ఉన్నత స్థాయికి ఎదిగిన పలువురి పేర్లను ఉటంకిస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సేవా కార్యక్రమానికి అమెరికా కొలంబస్ లో ఉన్న మా క్లబ్ శ్రేయోభిలాషి ముమ్మిడిశెట్టి సుభాష్ చంద్ర ఆర్థిక సహాయం చేశారని కార్యదర్శి రేణుకుంట కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వనమాల సోమయ్య, మాజీ జిల్లా




గవర్నర్ కన్నా పరశు రాములు మాట్లాడుతూ వసతులతో పాటు ప్రతినెల ఒక ఆరోగ్య శిబిరం నిర్వహించి పండ్లు, కళ్ళు, చర్మ సంబంధాలకు చెందిన ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి ఎం టి జిల్లా కోఆర్డినేటర్ ఏ. బిక్షపతి, క్లబ్ పూర్వ అధ్యక్షులు సభ్యులు నాగబండి రవీందర్, డా. జి.




సీతారాం, బచ్చు రమేష్, అల్లాడి మహేశ్వర్రావు, తాళ్ళ వెంకట మల్లా రెడ్డి, యామసాని శ్రీనివాసు, దిడిగం ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు టి . నీరజ, కె. పద్మజ, డి. శారద, వై. వజ్రయ్య, టి. శ్రీనివాస్, పి. క్రాంతి, జి. నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



### పరామర్శ..

**పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు తల్లి పుస్కూరి ప్రమీల గారు మరణించిన విషయం తెలుసుకొని మండల కేంద్రంలోని వారి స్వగృహానికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**

## సీనియర్ జర్నలిస్టు కృష్ణమూర్తిని పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ



**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి** : రఘునాథపల్లి సీనియర్ జర్నలిస్టు, బీసీ రాజ్యాధికార సమితి జనగాం జిల్లా ప్రచార కార్యదర్శి రఘునాథ పల్లి మండల కేంద్రం చెందిన సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించారు. ఇటీవల కృష్ణమూర్తి తల్లి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజయ్య మాట్లాడుతూ మూడు దశబ్దల పాటు జర్నలిస్టుగా పనిచేస్తున్న కృష్ణమూర్తి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటదని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ కన్వీనర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మున్సిపట్ల విజయ్ రఘునాథపల్లి సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్... కవాటి రాజయ్య. కృష్ణమూర్తి.. రాజేశ్వరి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ తండాలో మధ్య నిషేధం

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి** : జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం లక్ష్మీ తండ గ్రామ పంచాయతీలో స్థానికులు మద్యపాన నిషేధాన్ని చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సర్పంచ్ పయ్యావుల రవి సమక్షంలో సోమవారం ఒక తీర్మానాన్ని చేసుకున్నారు. అలాగే అక్రమంగా ఎవరైనా బెల్టు షాపులు నిర్వహించినా, మద్యం అమ్మకాలు చేపట్టినా రూ. 50,000/ జరిమానా విధించాలని తీర్మానించారు. మద్యం విక్రయాలకు పాల్పడే వారిని పట్టించిన వారికి రూ.5,000 బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో బానోతు మహేందర్, రాజు,వసభ్యులు బానోతూ మౌనిక, మోథీలాల్,శ్రీను, బానోతు నరసింహ, బూలీ,నేతవత్ రవి,రాజు, భద్రమ్మ,యుగేందర్,మాలోతు పరమేశ్వర్, నరసింహ,మూడవత్ నరసింహ,బదవాత్ మోహన్ తదితరులు పాల్గొన్నవారు.



# ఆగస్టు 9 ప్రపంచ గిరిజన దినోత్సవ సభ

### LHPS జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ పవార్

**జనగామ, పాలకుర్తి వాణి:** లంబాడి హక్కుల పోరాట సమితి (LHPS) ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రపంచ గిరిజన దినోత్సవ సభ కరపత్రం ఆవిష్కరణ నిర్వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డా. నరేందర్ పవార్ మాట్లాడుతూ.. లంబాడి జాతి అస్తిత్వం, హక్కులు, గౌరవ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో ప్రతి గిరిజనుడు భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 9న కొత్తగూడెం క్లబ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే మహా సభకు జనగామ జిల్లా నుండి వేలాది మంది లంబాడి జాతి బిడ్డలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను చారిత్రాత్మక విజయంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. డి. బాలు జాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి (LHPS) పాల్గొన్నారు.

### శ్రద్ధాంజలి..



**పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో పొనుగోటి ప్రదీప్ రావు అమ్మమ్మ తక్కలపల్లి భూమక్క మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, దివంగతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి..**


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341